# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలి



మహబూబాబాద్ రూరల్ : రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

- డీఈవో రామారావు
- పలు పాఠశాలల తనిఖీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 12 : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో రామారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముడుపుగల్, అయోధ్య ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంచి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మంచి జ్ఞానం అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి**

కేసముద్రం : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని డీఈవో రామారావు సూచించారు. మండలంలోని అన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలను గురువారం డీఈవో తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, విద్యార్థుల ఎఫ్ఏ1,2, ఎస్ఏ1 పరీక్షల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల నైపుణ్యాలు, సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజనం, రాగి జావ నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని సూచించారు. అల్పాహార పథకం నిర్వహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట హెచ్ఎంలు కొత్త జగన్మోహన్‌రెడ్డి, శ్రీధర్, సదయ్య, పూర్ణచందర్, విమలాదేవి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శర్మ

## విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు

**హెచ్ఎం డీసీఎస్ శర్మ**

కురవి, అక్టోబర్ 12: పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో పరీక్షలు రాస్తే 10/10 జీపీఏ సాధించవచ్చని కురవి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డీసీఎస్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తారన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఉన్నత విద్యకు పదో తరగతి తొలిమెట్టన్నారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, రవి, మంగీలాల్, రమేశ్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ రమేష్** తండ్రి : **రూప్ సింగ్ (లేటు), వయస్సు : 27** సం||లు, **నివాసం :** వెంకట్యా తండ, ఆనెపురం, మండలం మరిపెడ, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** మున్సిపాలిటి మరిపెడ మండలం, మండల పరిషత్తు మరిపెడ జిల్లా మహబూబాబాద్, జిల్లా పరిషత్తు, జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని మరిపెడ రెవిన్యూ సర్వే నెం. 439లో మింజులే ప్లాట్ నెం. 3( పార్టు) ఖాళీ స్థల విస్తీర్ణము : 102.08 చ||గ|| సమము : 85-35 చ||మీ|| **డాక్యుమెంట్ నెం. : 7339/2021** (ఇట్టి అవిభాజ్య షెడ్యూలు దాఖలా స్థిరాస్తి హక్కు వదులుకున్న వారిలో 1 & 2 వ వారలు మరియు హక్కు వదిలిన ఆస్థి 2/3 % వాటాగా కలదు. ఈ 1/3 % వాటా నుండి మనకు గల 2 వాటాలలో మేము మీకు 1 వాటాను గుగులోత్ రమేష్ గారికి ఇట్టి దస్తావేజు ద్వారా హక్కు చెందజేయనైనది. ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** గుగులోత్ కవిత గారి ఖాళీ స్థలం, **పడమర :** ప్లాట్ నెం.2, **ఉత్తరం:** ప్లాట్ నెం. 10, **దక్షిణము :** 16 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**

**అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542**


## అభివృద్ధి పనులు అడ్డుకుంటున్న సర్పంచ్

డోర్నకల్, అక్టోబర్ 12 : చిలుక్కోయలపాడు గ్రామంలో అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ నాగటి ఉపేంద్ర అడ్డుకుంటుందని బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి ఉడుగుల వీరన్న విమర్శించారు. గురువారం సీరోలు మండలం చిలుక్కోయలపాడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ... చిలుక్కోయలపాడు గ్రామానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినా సర్పంచ్ అడ్డుకుంటుందన్నారు. ప్రజలు ఉపేంద్ర అభివృద్ధి చేస్తుందని నమ్మి ఓటేసి మోసపోయారన్నారు. గ్రామ అభివృద్ధి సంబంధించిన తీర్మానాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల రవీంద్ర బాబు, బోయిన రంజిత్ కుమార్, మేకల రాము, వెంకన్న, బోయిన సందీప్, గజ్జి రమేశ్, శ్రీను, మాజీ ఎంపీటీసీ మాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి వీరన్న, నాయకులు


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్ముడూర్ గ్రామ కాపురస్తులగు శ్రీ వడ్డేబోయిన రాజా, తండ్రి: వెంకటేశ్వర్లు, నివాసం: గ్రామము మహబూబాబాద్, మండలం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 7491/2021, తేది: 27-04-2021 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, పూర్వం శనిగపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 149, 151, 152 మింజుంలే, ప్లాటు నెం. 76లోని ఖాళీస్థల విస్తీర్ణం: 120.00 చ.గ.లు లేదా 100.33 చ.మీ.లు గల హద్దులు తూర్పు: 24 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, పడమర: ప్లాటు నెం. 65, ఉత్తరం: ప్లాటు నెం. 75, దక్షిణం: ప్లాటు నెం. 77.

తేది. 12-10-2023

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.




## మంత్రి కేటీఆర్‌ను కలిసిన మానుకోట ప్రసాద్

కేసముద్రం, అక్టోబర్ 12 : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కవి, గాయకుడు మానుకోట ప్రసాద్ గురువారం ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రసాద్ మంచి పాటలు రాస్తూ ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

◄ మంత్రి కేటీఆర్‌తో గాయకుడు ప్రసాద్

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తరుణ్

కేసముద్రం, అక్టోబర్ 12 : మండలంలోని వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన బానోత్ తరుణ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో తరుణ్ పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ నెల 13న సిద్దిపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో తరుణ్ ఆడనున్నట్లు తెలిపారు

## చేప పిల్లల పంపిణీ

దంతాలపల్లి, అక్టోబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలను గురువారం పంపిణీ చేశారు. మండలంలోని దాట్ల, నిధానపురం, గున్నెపల్లి, పెద్దముప్పారం, ఆగపేట, బొడ్లాడ, దంతాలపల్లి గ్రామాల్లోని చెరువుల్లో 9లక్షల 20 వేల చేప పిల్లలను వదిలారు. ప్రభుత్వం ఉచితంగా అందించే చేప పిల్లలను సంరక్షించుకొని మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో అయా గ్రామాల మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



గున్నెపల్లి చెరువులో చేప పిల్లలను వదులుతున్న ముదిరాజ్‌లు


**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA**

E.P. No. 749 OF 2014
in O.S. No. 547 OF 2005

Between:-
M/s. Sakurama Investors
Shivanagar, Warangal rep.by
its partner B. Jagadeeshwar
... Decree holder

And

1) Lyadella Ratnakar
2) Lyadella Ramurthy
3) Lyadella Jaya
...Judgement Debtors

**NOTICE**

To:

**JDR No.1:** Lyadella Ratnakar, S/o. Venkatramaiah, Age: 71 years, Occu: Rtd. Employee, R/o. H.No. 3-47, Gopalpur, Bheemaram, Warangal Dist. (Old), Hanumakonda Dist. (New) presently at Peddakodapaka, Shayampet Mandal Via: Parkal, Warangal District.

పై తెలిపిన JDR No.1 గార్కి తెలియజేయునది ఏమనగా! మీ నుండి రావలసిన బాకీ గురించి దిగువ షెడ్యూలులో వివరంగా చూపబడిన ఆస్తిని అమ్మి పై తెలిపిన డిక్రీ హోల్డర్ గారి తమ బాకీ వసూలు చేయమని పై తెలిపిన E.P. వేసినారు. షెడ్యూల్ ఆస్థి సేల్ నోటీసు మీకు ఎన్ని సార్లు పంపిననూ వాపసు వచ్చినందున ఈ నోటీసు ద్వారా JDR No.1 గారికి తెలియచేయునది ఏమనగా, పై తెలిపిన కేసు దివి: 02-11-2023 రోజున ఉదయం గం. 10.30 ని.లకు పై తెలిపిన గౌరవనీయులైన కోర్టు వారి సమక్షమున మీరు సేల్ నోటీసుకు జవాబు తెలుపుకొనుటకు మీరు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షములో కేసు నిర్ణయించబడును అని తెలియజేయనైనది.

**షెడ్యూలు:-** హన్మకొండ జిల్లా (వరంగల్ జిల్లా పాతది) & మండలంలోని గోపాలపురం గ్రామం & గ్రామ పంచాయితిలో గల ఇల్లు నెం. 3-47 (పాతది)35-3-47 (పాతది), 35-3-1321 (కొత్తది) గలది 271 చ.గ.ల విస్తీర్ణం గల ఇల్లు మరియు ఖాళీ స్థలం ఈ క్రింది హద్దుల మధ్యస్తమైనది. తూర్పు: 20' రోడ్డు, పడమర: సర్వే నెం. 17 లో స్థలం, ఉత్తరం: రమేష్ రెడ్డి గారి ఇల్లు, పడమర: సి.సీతారామరాజు గారి ఇల్లు.

(కోర్టు వారి అనుమతితో..)

తేది:11-10-2023

ఇట్లు: **ముస్త్యాల శ్రీనివాసులు,** అడ్వకేట్, ఇంటి నెం. 9-7-11, సాహిత్య నిలయం, ఎల్లంబజార్, వరంగల్. సెల్: 9849590852.



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి, మొట్లతండ గ్రామ కాపురస్తులగు శ్రీ కత్తుల మంజుల తండ్రి: అవుల లింగయ్య, నివాసం: గ్రామము కంబాలపల్లి, మొట్లతండ, మండలం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 2513/2013, తేది: 30-03-2013 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సర్వే నెం. 20/3 మింజుంలే, ప్లాటు నెం. 1లోని ఖాళీస్థల విస్తీర్ణం: 120.00 చ.గ.లు లేదా 100.33 చ.మీ.లు గల హద్దులు తూర్పు: ప్లాటు నెం. 31, పడమర: 33 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం. 02, దక్షిణం: 24 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు.

తేది. 12-10-2023

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.


# భగీరథ తాగునీటితో కష్టాలు తీరాయ్



మిషన్ భగీరథ నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

**హర్షం వ్యక్తం చేస్తున్న మున్యాతండా వాసులు**

మరిపెడ, అక్టోబర్ 12 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంకమా తండాలో మంచినీళ్ల గోస తీరిందని నీలికుర్తి శివారు మున్యాతండాకు చెందిన గిరిజన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తండాల్లో వేసవితో పాటు ఇతర కాలాల్లోనూ తాగునీటి కోసం మైళ్ల కొద్ది దూరం నడవాల్సి వచ్చేదని తండాకు చెందిన వీరమ్మ, లక్ష్మి, సుమిత్ర తదితరులు తెలిపారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో ఇంటింటికీ నల్లా నీటి సరఫరాతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి తప్పిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుద్ధి చేసిన నీళ్లు కావడంతో సీజనల్ వ్యాధులు సైతం దరిచేరడం లేదని చెప్పారు.

## సెలవులకు విద్యార్థుల ఇంటిముఖం

మరిపెడ, అక్టోబర్ 12 : విజయ దశమిని పురస్కరించుకుని పాఠశాలలు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. విద్యార్థులు బుధవారం ఇంటి ముఖం పట్టారు. ఈ నెల 13 నుంచి 26వరకు సెలవులు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇలియట్ ప్రేమ్‌కుమార్ సూచించారు.